సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం । 19 । మార్చి । 2024



మోదమ్మకు పూజలు

మోదకొండమ్మకు ఎమ్మెల్యే పాల్గుణ, వైఎస్సార్‌సీపీ అరకులోయ, పాడేరు అసెంబ్లీ అభ్యర్థులు పూజలు చేశారు. 8లో



కల్యాణం.. కమనీయం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామికి శుక్రవారం నిత్యకల్యాణం కమనీయంగా జరిగింది.

రంజాన్ వేళలు

పాడేరు, అరకు	ఇఫ్తార్ (మంగళ)	సహర్ (బుధ)
పాడేరు, అరకు	6.11	4.47
రంపచోడవరం	6.09	4.46

న్యూస్‌రీల్

టెన్త్ పరీక్ష కేంద్రాల తనిఖీ



జడ్డంగిలో టెన్త్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ విజయ సునీత

రాజవొమ్మంగి/అనంతగిరి: రెండు మండలాల్లోని టెన్త్ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ విజయ సునీత, ఆర్జేడీ జ్యోతి సోమవారం వేర్వేరుగా తనిఖీ చేశారు. రాజవొమ్మంగి మండలం జడ్డంగి గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ విజయ సునీత పరిశీలించారు. పాడేరు నుంచి రంపచోడవరం వెళుతున్న ఆమె మార్గ మధ్యంలో ఆగి తనిఖీ చేశారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించినదీ లేనిదీ పరిశీలించారు. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్టు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు.ఆమె వెంట స్థానిక తహసీల్దార్ డి.వి.సత్యనారాయణ, సీఐ సన్యాసినాయుడు, జడ్డంగి, రాజవొమ్మంగి ఎస్‌ఐలు రఘునాథరావు, వెంకయ్య ఉన్నారు. అనంతగిరి మండలంలోని శివలింగపురం, కేజీబీవీ, అనంతగిరి, కొత్తవలసల్లోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఆర్జేడీ జ్యోతి సోమవారం తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. నాలుగు పరీక్ష కేంద్రాల్లో 686 మందికి గాను 679 మంది పరీక్షలకు హాజరయ్యారని, ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఏటీడబ్ల్యూవో కూడ వెంకటరమణ తెలిపారు.

నేడు జాబ్ మేళా

కంచరపాలెం(విశాఖ): స్థానిక కంచరపాలెం గౌరీ డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ నెల 19న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు డబ్ల్యూఎన్ఎస్, డెక్కన్ ఫిన్ కెమికల్స్ కంపెనీల్లో 225 పోస్టుల భర్తీ కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏదైనా డిగ్రీ, బి ఫార్మా, ఎంఫార్మా, ఐటీఐ ఎలక్ట్రికల్, ఫిట్టర్ పూర్తి చేసిన వారంతా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు అర్హత ఆధారంగా రూ.15 వేలు నుంచి రూ.20 వేల వరకు జీతం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 63051 59832 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఘనంగా ముత్యాలమ్మ పండగ



గ్రామదేవత వద్ద మొక్కులు చెల్లిస్తున్న పూజారి, గ్రామపెద్దలు

ఎటపాక: ముత్యాలమ్మ పండగను సోమవారం చెన్నంపేటలో ఆదివాసీల సంప్రదాయం ప్రకారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామపెద్దలు కోయ ఆచార సంప్రదాయాలతో ముందుగా అమ్మవారిని మట్టితో తయారు చేసి తెల్లగుడ్డ, నెమలి ఈకలతో అలంకరించారు. అనంతరం వేపకొమ్మలతో వేసిన పందిరిలో అమ్మవారిని ఉంచి ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామదేవత చెట్టు దగ్గర పూజారులు మొక్కులు చెల్లించి, అమ్మవారిని పీడ గంపలో ఉంచి గ్రామ పొలిమేర వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ పూజారి సరియం రాంబాబు, పటేల్ కొర్సా వీరస్వామి, నగేష్, ముదరాజు, సుబ్బయ్య, కుంజా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు, పోస్టర్ల తొలగింపు

ఎన్నికల నియమావళి అమలులో అధికారులు బిజీ



పాడేరులో ఫ్లెక్సీని తొలగిస్తున్న అధికారులు

సాక్షి,పాడేరు: ఎన్నికల నియమావళిని అధికారులు పక్కాగా అమలుజేస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.విజయసునీత ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది రెండు రోజుల నుంచి రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, ప్రచారపోస్టర్లు, ఇతర పెయింటింగ్‌లను తొలగిస్తున్నారు. పాడేరు, అరకులోయ, రంపచోడవరం నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండల కేంద్రాలు, ప్రధాన జంక్షన్లు, పోలింగ్ కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో పూర్తిగా ఫ్లెక్సీలు, పోస్టర్లు తొలగించారు. పబ్లిక్, ప్రభుత్వ స్థలాల్లోని ప్రచార సామగ్రిని ఆయా పార్టీల నేతలు తీసేశారు. రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేశారు.

తొలిరోజు ప్రశాంతం

- జిల్లాలో ప్రారంభమైన టెన్త్ పరీక్షలు
- తెలుగు పరీక్షకు 297 మంది గైర్హాజరు

సాక్షి,పాడేరు: జిల్లా వ్యాప్తంగా 65 కేంద్రాల్లో టెన్త్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు పరీక్షకు 11,286 మందికి గాను 10,985 మంది విద్యార్థులు హాజరయ్యారు. 301 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అన్ని పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ఉదయం 9గంటలకే చేరుకున్నారు. జిల్లాలోని దూర ప్రాంతాల్లోని గిరిజన విద్యాలయాలు, కేజీబీవీల్లోని టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ సంస్థ బస్సులను ఏర్పాటు చేసింది. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పూరిస్థాయిలో సౌకర్యాలను కల్పించారు. సిట్టింగ్ స్క్వాడ్‌లతో పాటు 10 రూట్లలో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు తనిఖీలు చేశాయి. ఓపెన్ టెన్త్ పరీక్షలు కూడా సోమవారం మధ్యాహ్నం ప్రారంభమయ్యాయి.



పాడేరు జూనియర్ కళాశాల సెంటర్‌లో పరీక్ష రాస్తున్న టెన్త్ విద్యార్థులు



పెదబయలు జిల్లా పరిషత్ పరీక్ష కేంద్రంలో నోటీసు బోర్డులో నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు



ఆర్టీసీ బస్సులో పరీక్ష కేంద్రానికి వెళుతున్న పాడేరు కేజీబీవీ విద్యార్థినులు



సీలేరులో పరీక్ష కేంద్రం ప్రాంగణంలో విద్యార్థులు



పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రానికి వెళుతున్న విద్యార్థినులు

మహిళా మార్ట్.. సూపర్ హిట్

నెలకు రూ. 59 లక్షల వ్యాపార లావాదేవీలు

రంపచోడవరం: ఏజెన్సీలో గిరిజన మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా రంపచోడవరంలో ఏర్పాటు చేసిన చేయూత మహిళా మార్ట్ సత్ఫాలితాలను ఇస్తోంది. పలు వ్యాపార సంస్థల పోటీని తట్టుకుని ఏడు నెలలు కాలంలో నెలకు రూ. 59 లక్షల వ్యాపార లావాదేవీలు సాధించింది. లోతట్టు ప్రాంతాల్లోని గిరిజన మహిళలను భాగస్వాములను చేసి వారి ఆర్థిక భరోసా కల్పించారు. ఏజెన్సీ ప్రాంతంలో లభ్యమయ్యే ఉత్పత్తులను ఇక్కడ విక్రయిస్తున్నారు. బయట మార్కెట్‌లో వ్యాపారులతో పోటీ పడుతూ తక్కువ ధరకు వినియోగదారులకు సరుకులు అందిస్తున్నారు.

తక్కువ కాలంలో వ్యాపారాభివృద్ధి

రంపచోడవరంలో గిరిజన మహిళలు నిర్వహిస్తున్న చేయూత మహిళా మార్ట్ తక్కువ కాలంలోనే వినియోగదారులను పెంచుకుని వ్యాపారాభివృద్ధి సాధించింది. జిల్లాలో వివిధ గ్రామాల్లో లభించే గిరిజన ఉత్పత్తులను ఇక్కడ విక్రయిస్తున్నారు. జీడిపప్పు, రాజ్‌మా గింజలు, వెదురు కొమ్ములు, రాగులు తదితర ఉత్పత్తులతో పాటు నిత్యావసర సరకులు కూడా విక్రయిస్తున్నారు. రంపచోడవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని యూనియన్ బ్యాంకు ప్రాంగణంలో ఈ మార్ట్‌ను గత ఏడాది ఆగస్టులో ప్రారంభించారు. రంపచోడవరం మండలంలోని 8,301 మంది డ్వాక్రా సభ్యులు భాగస్వామ్యులుగా ఒక్కొక్కరూ రూ.300 పెట్టుబడి పెట్టి రూ.24,90,300తో వ్యాపారాన్ని ప్రారంభించారు. వ్యాపారం ప్రారంభించిన ఏడు నెలలు కాలంలో రూ.59,13,678 బిజినెస్ చేశారు.చేయూత మహిళా మార్ట్ భాగస్వాములైన డ్వాక్రా మహిళలకు రూ.5,86,173 లాభం వచ్చింది. ప్రతి రోజు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు వ్యాపారం లావాదేవీలు నిర్వహిస్తున్నారు. పెళ్లిళ్ల సీజన్‌లో రూ.50 వేలు దాటి వ్యాపారం జరుగుతోంది. ప్రతి నెల ఇక్కడ పనిచేసే ఉద్యోగులకు రూ. 30 వేలు జీతభత్యాలుగా చెల్లిస్తున్నారు. రంపచోడవరంలో మహిళా మార్ట్ సత్ఫలితాలు ఇవ్వడంతో అడ్డతీగల, మారేడుమిల్లి, రాజవొమ్మంగిలలో కూడా మహిళా మార్టులను ఏర్పాటు చేసేందుకు వెలుగు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.



సరుకులు కొనుగోలు చేస్తున్న మహిళలు (ఇన్‌సెట్‌లో) మహిళా మార్ట్

వ్యాపారం బాగుంది



రంపచోడవరంలో డ్వాక్రా సభ్యులు నిర్వహిస్తున్న చేయూత మహిళా మార్ట్ ద్వారా వ్యాపారం బాగా జరుగుతోంది. బయట మార్కెట్ కంటే తక్కువ రేటుకు సరకులు విక్రయిస్తున్నాం. పెట్టుబడి పెట్టిన ప్రతి డ్వాక్రా మహిళకు లాభాలలో వాటా ఉంటుంది. ఏజెన్సీలో ఇంకా కొన్ని మార్ట్‌లు ఏర్పాటు చేస్తే గిరిజనులకు ప్రయోజనం కలుగుతుంది.

–కలుము బాపన్నమ్మ, జ్యోతి గ్రూపు, మార్ట్ కార్యదర్శి, సీతపల్లి

డ్వాక్రా సంఘం ద్వారా రూ.300 చెల్లించాను



రంపచోడవరంలో మహిళా మార్ట్ ఏర్పాటుకు నా తరఫున పెట్టుబడిగా డ్వాక్రా సంఘం ద్వారా రూ.300 చెల్లించాను. మార్ట్ ద్వారా వ్యాపారం బాగానే జరుగుతుంది. వ్యాపార లావాదేవీలపై వివరాలు చెబుతున్నారు. వ్యాపారం బాగా పెరిగితే మాకు ఎక్కువ లాభాలు వస్తాయి.

–కదల వరలక్ష్మి, చిన్న బీరంపల్లి

అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఆర్‌వోగా కలెక్టర్



కలెక్టర్ విజయసునీత



పాడేరు అసెంబ్లీ ఆర్‌వో భావన వశిష్ఠ



అరకులోయ అసెంబ్లీ ఆర్‌వో అభిషేక్



రంపచోడవరం ఆర్‌వో ప్రశాంత్‌కుమార్

సాక్షి,పాడేరు: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని అరకు పార్లమెంట్, పాడేరు, అరకులోయ, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులను ఎన్నికల కమిషన్ నియమించింది. అరకు పార్లమెంట్ నియోజకవర్గం ఆర్‌వోగా కలెక్టర్ ఎం.విజయ సునీత, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం ఆర్‌వోగా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ, అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం ఆర్‌వోగా పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం ఆర్‌వోగా రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్ నియమితులయ్యారు.

ఆర్‌వోల ఫోన్ నంబర్లు

అరకు పార్లమెంట్ ఆర్‌వో	9966116212
పాడేరు అసెంబ్లీ ఆర్‌వో	9014790402
అరకులోయ అసెంబ్లీ ఆర్‌వో	9490957002
రంపచోడవరం అసెంబ్లీ ఆర్‌వో	9440801442

ఎన్నికల నిబంధనలకు లోబడి విధుల నిర్వహణ

డీఆర్వో పద్మావతి

సాక్షి,పాడేరు: ఎన్నికల నిబంధనలకు లోబడే ఎన్నికల అధికారులంతా విధులు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.పద్మావతి ఆదేశించారు. కలెక్టరేట్‌లో నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వివిధ దినపత్రికల్లో వచ్చిన రాజకీయ పార్టీల వార్తలు, ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందించి సంబంధిత రిటర్నింగ్ అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకుని జిల్లా ఎన్నికల అధికారి ద్వారా ప్రధాన ఎన్నికల అధికారికి నివేదించాలన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అన్ని రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, ఇతర పోస్టర్లు,బ్యానర్లు తొలగించాలని, రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్‌డీసీలు పి.అంబేడ్కర్, భవాని, మీడియా మానటరింగ్ నోడల్ అధికారి పి.గోవిందరాజులు, కమ్యూనికేషన్ నోడల్ అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, సీ విజిల్ మానటరింగ్ నోడల్ అధికారి కె.సాయి నవీన్, వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి పి.ఎస్.కుమార్, ఫిర్యాదుల విభాగం నోడల్ అధికారి ఎం.వి.రామకృష్ణరాజు, సోషల్ మీడియా నోడల్ అధికారి పి.రాములు, సీజర్ నోడల్ అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్వో పద్మావతి

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి

సాక్షి,పాడేరు: ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షురాలిగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మిని నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం రాత్రి ప్రకటన విడుదల చేసింది.

ఉమ్మడి విశాఖ వైఎస్సార్ సీపీ డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్‌గా నాగిరెడ్డి

సాక్షి, విశాఖపట్నం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి విశాఖ డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్‌గా తిప్పల నాగిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ పనిచేస్తారు.



కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



తిప్పల నాగిరెడ్డి

ఎన్నికలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

కలెక్టర్ విజయ సునీత

రంపచోడవరం: సార్వత్రిక ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఎం.విజయ సునీత ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలో ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను సోమవారం కలెక్టర్ ఎస్పీ తుహిన్ సిన్హా, రంపచోడవరం ఆర్‌వో, సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ వద్ద జనరేటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల అసెంబ్లీ, పార్లమెంటుకు సంబంధించిన ఈవీఎంలను వేర్వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ ముందు రోజున రంపచోడవరంలో 25 కౌంటర్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా 399 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పోలింగ్ మెటీరియల్, ఈవీఎంలను పంపిణీ చేస్తామన్నారు. ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ నుంచి పంపిణీ సెంటర్‌కు తీసుకువచ్చేటప్పుడు సీరియల్ ప్రకారం తీసుకువచ్చే విధంగా సూపర్‌వైజర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సెక్టార్ అధికారులు ఎప్పటికప్పుడు కేటాయించిన రూట్‌లను పర్యవేక్షించాలన్నారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ చుట్టుపక్కల బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం లెనోవా కాలేజీ ప్రాంగణంలో వాహనాలు పార్కింగ్ ప్రాంతాన్ని కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్‌కు రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ వివరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సర్వే ఇన్‌స్పెక్టర్ కె.దేవేంద్రుడు, తహసీల్దార్ ఎ.కృష్ణజ్యోతి, సీఐ వెంకటేశ్వరరావు, డీటీలు ఎస్.వి.వి. సత్యనారాయణ, సుబ్బారావు, శ్రీధర్, చైతన్య, ఎస్ఐ మోహన్‌కుమార్ తదితరులున్నారు.

సెక్టోరియల్ అధికారులతో సమీక్ష

స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో కలెక్టర్ విజయ సునీత, ఎస్పీ తుహిన్ సిన్హాలు ఎన్నికల సెక్టోరియల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధులు సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణపై రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పీవో సూరజ్ గనోరే పాల్గొన్నారు.



రంపచోడవరం ఆశ్రమ పాఠశాలలో ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ విజయసునీత, ఎస్పీ తుహిన్ సిన్హా



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ సునీత

వారానికి ఐదు రోజులు డిబ్రూఘడ్-కన్యాకుమారి

తాటిచెట్లపాలెం(విశాఖ): ప్రయాణికుల డిమాండ్ మేరకు ప్రస్తుతం వారానికి నాలుగురోజులు నడుస్తున్న డిబ్రూఘడ్-కన్యాకుమారి-డిబ్రూఘడ్ ఎక్స్‌ప్రెస్‌ను ఇకపై ఐదు రోజులు నడిచే విధంగా చర్యలు తీసుకున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం ఎ.కె.త్రిపాఠి తెలిపారు. డిబ్రూఘడ్-కన్యాకుమారి (22504) వివేక్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 22వ తేదీ నుంచి ప్రతి ఆది, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కన్యాకుమారి–డిబ్రూఘడ్(22503) వివేక్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 26వ తేదీ నుంచి ప్రతి సోమ, మంగళ, బుధ, గురు, శనివారాల్లో బయల్దేరుతుంది.



అప్రమత్తంగా ఎన్నికల విధులు

అరకులోయ రూరల్: అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా ఎన్నికల విధులు నిర్వర్తించాలని పాడేరు ఐటీడీఏ పీవో, అరకు రిటర్నింగ్ అధికారి అభిషేక్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం పలు శాఖల ఎన్నికల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రవాణా సదుపాయం లేని ప్రాంతాల్లో సంబంధిత అధికారులు వాహనాలు సమకూర్చాలని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, సెక్టర్,బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నియమావళి అతిక్రమిస్తే చర్యలు

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఐటీడీఏ పీవో వి.అభిషేక్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో నామినేషన్లు, ప్రచార కార్యక్రమాల అనుమతులు, ర్యాలీలు,సభలు,సమావేశాలపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడానికి అందరూ సహకరించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్లు కీలకమన్నారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేయడంపై అభ్యర్థులు అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాల వద్ద సభలు, సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మాత్రమే నామినేషన్లు స్వీకరిస్తామని, అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతిస్తామన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున డిప్యూటేషన్లు రద్దయ్యాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కె.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో అభిషేక్

అరకులో మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం

జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు: వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయి నుంచి అందరూ పనిచేయాలని, మళ్లీ అరకు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరేద్దామని విశాఖ ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నేతలు, కార్యకర్తలతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రతి గడపలో వివరించవలసిన బాధ్యత పార్టీలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గిరిజన ప్రాంతంలో గతంలో ఎన్నడూ జరగనంతగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందని చెప్పారు. ముంచంగిపుట్టు మండలం వైఎస్సార్‌సీపీకి కంచుకోట అని, అందరూ కలిసికట్టుగా పనిచేసి వైఎస్సార్‌సీపీ అరకు ఎంపీ అభ్యర్థి తనూజ రాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం విజయానికి కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్‌ఎంపీపీ భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, మండల జేసీఎస్ కన్వీనర్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర

క్లుప్తంగా

పోస్టల్ సేవలపై అవగాహన


మాట్లాడుతున్న పోస్టల్ శాఖ నర్సీపట్నం సౌత్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు

చింతపల్లిరూరల్: పోస్టల్ సిబ్బంది వారికి అప్పగించిన లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పోస్టల్ శాఖ నర్సీపట్నం సౌత్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో చింతపల్లి, గూడెంకొత్తవీధి, సీలేరు ప్రాజెక్ట్ ఎస్‌వో సిబ్బందితో పోస్టల్ వ్యాపార సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ సేవింగ్స్ పథకాలు, పీఎల్ఐ, ఆర్‌పీఎల్ఐ, ఐపీపీబీ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ పోస్టల్ సేవలపై గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. అనకాపల్లి డివిజన్ ఏఎస్‌పీవో సంజయ్‌కుమార్ పాండా, పీఎల్ఐ డీవో బి.పలాసరావు, సిబ్బంది శ్రీనివాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

అరకులోయ రూరల్: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో మూడు నెలల స్వల్ప కాలిక కోర్సులు ఉచితంగా అందిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరావు సోమవారం తెలిపారు. సర్వేయింగ్ అసిస్టెంట్, టైలరింగ్‌లో శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు నేరుగా ఐటీఐలో సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్న వివరాలకు 9177517373 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

చందనోత్సవంలో అంతరాలయ దర్శనాలు వద్దు

సింహాచలం: సింహాచలం క్షేత్రంలో మే 10న జరిగే చందనోత్సవానికి సంబంధించి రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఇటీవల మార్గదర్శకాలు జారీ చేశారు. ట్రస్ట్ సభ్యులతో చర్చించి ఈనెల 30వ తేదీలోపు దేవదాయశాఖ కార్యాలయానికి తెలియజేయాలని ఆదేశించారు. చందనోత్సవం రోజు కేవలం విధుల్లో ఉన్న వైదికులకు, ఆలయ సంప్రదాయం ప్రకారం అనుమతులు ఉండేవాళ్లకు మాత్రమే అంతరాలయ దర్శనాలు కల్పించాలని పేర్కొన్నారు. చందనోత్సవం రోజు ఘాట్‌రోడ్డులో కేవలం మినీ బస్సులను ఒకవైపు మాత్రమే అనుమతి ఉండాలని పేర్కొన్నారు. విధుల్లో ఉండే స్టాఫ్‌ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, టికెట్ల తనిఖీలు, క్యూల నిర్వహణ వద్ద పోలీసులను ఏర్పాటు చేయాలని సూచించారు. పై అంశాలను చర్చించి ఈనెల 30లోగా తెలియజేయాలని సూచించారు.

పేదల ఆస్పత్రిలో కార్పొరేట్ వైద్యం


సిటీ స్కాన్


కేజీహెచ్


కొత్త అంబులెన్సులు

- కేజీహెచ్‌లో సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలు
- రూ.కోట్లతో అధునాతన పరికరాలు ఏర్పాటు
- వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

మహారాణిపేట : విశాఖ కేజీహెచ్ పేదల ఆస్పత్రిగా ప్రసిద్ధి. ఉత్తరాంధ్ర వైద్యానికి పెద్ద దిక్కు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేశారు. కోట్లాది రూపాయల విలువగల పరికరాలు ఏర్పాటు చేసింది. అత్యాధునిక వైద్యం పేదలకు అందుతోంది. కీలకమైన సిటీ స్కాన్, ఎంఆర్ఐ పరికరాలను కేజీహెచ్‌లో అందుబాటులో ఉన్నాయి. క్యాన్సర్ నియంత్రణకు అత్యాధునిక వైద్య పరికరాలు కూడా ప్రభుత్వం అందజేసింది.

టీడీపీ హయాంలో నిర్లక్ష్యం

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కేజీహెచ్ రావాలంటే రోగులు ఇబ్బంది పడే పరిస్థితులుండేవి. వైద్య పరికరాలు అందుబాటులో ఉండేవి కావు. వార్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండేవి. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో వచ్చే రోగులు, వారితోపాటు సహాయకులు తీవ్ర ఇబ్బందులు పడేవారు.

వైఎస్సార్‌సీపీ వచ్చాక మహర్దశ

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పేదల వైద్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఈ క్రమంలో కేజీహెచ్‌లో కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు సమకూరాయి. కోట్లాది రూపాయల విలువ గల వైద్య పరికరాలు ఏర్పాటు చేశారు. దీంతో రోగులు, వారి సహాయకులకు కేజీహెచ్ ఓ వరంలా మారింది. కేజీహెచ్‌కు వెళితే ఏ రోగమైనా నయం అవుతుందన్న భరోసా ఏర్పడింది.

సీఎస్ఆర్ నిధులతో..

కేజీహెచ్‌లో రూ.5.16 కోట్ల సీఎస్ఆర్ నిధులతో హెచ్‌పీసీఎల్ సంస్థ ఆధునిక వైద్య పరికరాలను, ఆక్సిజన్ యంత్రాలు, స్ట్రెచర్లను సమకూర్చింది. ఆస్పత్రిలో 10 విభాగాలకు చెందిన పరికరాల కొనుగోలు కోసం హెచ్‌పీసీఎల్ రూ.2.66 కోట్ల కేటాయించింది.

9 కొత్త అంబులెన్సులు

రూ.2.50 కోట్లతో తొమ్మిది అంబులెన్స్‌లను హెచ్‌పీసీఎల్ కొనుగోలు చేసి కేజీహెచ్‌కు అందజేసింది. ఇవి రోగులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

వినియోగంలో అంకాలజీ యూనిట్

కేజీహెచ్ అంకాలజీ వార్డులో లామినార్ ఎయిర్ ఫ్లో యంత్రాన్ని వినియోగంలో తెచ్చారు. ఈ పరికరం ద్వారా క్యాన్సర్ రోగులకు మరిన్ని సేవలు అందించడానికి వీలు కలుగుతోంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కేజీహెచ్‌లో అంకాలజీ యూనిట్ మొదలైంది. అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.శిల్పా ఆధ్వర్యంలో యూనిట్ పనిచేస్తోంది. అలాగే కేజీహెచ్‌లో రూ.14 లక్షలతో సీఆర్మ్స్ మెషిన్‌ను ఏర్పాటు చేశారు. ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సల కోసం ఈ మెషీన్ ఎంతో ఉపయోగపడుతోంది. పాత్ర ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో కేజీహెచ్ గైనిక్ వార్డుకు రూ.5 లక్షలతో పరికరాలు కొనుగోలు చేసి డాక్టర్ లక్ష్మికి అందజేశారు.

సీటీ స్కాన్ పరికరం

కేజీహెచ్‌లో సీటీ స్కాన్ పరికరాన్ని అందుబాటులోకి తెచ్చారు. రూ.3.82 కోట్ల విలువగల ఈ పరికరాన్ని ప్రభుత్వం సమకూర్చింది. రోజుకు 50 నుంచి 60 వరకు రోగులకు సీటీ స్కాన్ చేస్తున్నారు.

వినియోగంలో ఎంఆర్ఐ స్కాన్

ఎంఆర్ఐ స్కాన్ మెషీన్ కూడా వినియోగంలోకి తెచ్చారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ పరికరం కోసం రోగులు ఎదురుచూస్తున్నారు. రూ.11.25 కోట్లతో ఈ పరికరాన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. రోజుకు 20–25 మంది రోగులకు స్కాన్ చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో 24 గంటల పాటు సేవలు అందిస్తోంది.

రోగులకు సంపూర్ణ వైద్య సేవలు



కేజీహెచ్‌కు వచ్చే రోగులకు సంపూర్ణ వైద్య సేవలు అందుతున్నాయి. గతంలో కార్పొరేట్ ఆస్పత్రుల్లో మాత్రమే ఉండే పరికరాలు ఇప్పుడు పేదల కోసం ప్రభుత్వ, వివిధ సంస్థలు సమకూరుస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆస్పత్రికి పలు ఖరీదైన పరికరాలు అందుబాటులో ఉన్నాయి. కేజీహెచ్‌లో వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ వైద్యసేవలు అందిస్తున్నారు.

– పి.అశోక్ కుమార్, కేజీహెచ్ సూపరింటెండెంట్, విశాఖపట్నం

కేజీహెచ్ రూపురేఖలు మారిపోయాయి



గతంతో పోలిస్తే కేజీహెచ్ రూపురేఖలు మారిపోయాయి. కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలందుతున్నాయి. గతంలో ఆస్పత్రిలో వైద్యులు సక్రమంగా ఉండేవారు కాదు..కేజీహెచ్‌లో అడుగుపెట్టాలంటేనే హడలిపోయే పరిస్థితులుండేవి. ఏమాత్రం మౌలిక సదుపాయాలు ఉండేవి కావు. ప్రస్తుతం రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయి. మందులు, స్కానింగ్ పరికరాలు అందుబాటులో ఉండడం హర్షణీయం.

–రెయ్యి డేవిడ్ రాజు, రెల్లివీధి ఏరియా

మోదమ్మకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల పూజలు


అరకు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మత్స్యలింగంనకు మోదమ్మ ఫొటోను జ్ఞాపికగా అందజేస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,నాయకులు

సాక్షి, పాడేరు: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం పాడేరులోని మోదకొండమ్మతల్లిని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, వైఎస్సార్‌సీపీ అరకులోయ, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులు రేగం మత్స్యలింగం, మత్స్యరాస విశ్వేశ్వరరాజులు సోమవారం దర్శించుకున్నారు. పార్టీ అధ్యక్షుడు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేరిట అమ్మవారికి కుంకుమార్చనలు జరిపారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించాలని, జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని వారంతా మోదమ్మను మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి కూడా సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

అరకు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యలింగంకు సన్మానం

అరకులోయ అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం సోమవారం అరకులోయ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ నివాసానికి వెళ్లారు.అరకు నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మత్స్యలింగంను ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ దుశ్శాలువాతో సన్మానించారు. మోదకొండమ్మతల్లి ఫొటోను జ్ఞాపికగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పెదబయలు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాతరి సురేష్‌కుమార్,పార్టీ నాయకుడు సింహ పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ


కుట్టుమిషన్లు అందజేస్తున్న సీఆర్‌పీఎఫ్ డీ42 బెటాలియన్ కమాండెంట్ ధర్మప్రకాశ్

వై.రామవరం: సివిక్‌యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా వై.రామవరం పోలీసుస్టేషన్‌లో సోమవారం సీఆర్‌పీఎఫ్ డీ42 బెటాలియన్ పోలీసులు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. బెటాలియన్ అసిస్టెంటు కమాండెంట్ ఎం.ఎల్.నాయుడు అధ్యక్షతన కమాండెంటు ధర్మప్రకాశ్, సెకండెంట్ కమాండెంట్ సెంథిల్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని కుట్టుమిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గిరిజన ప్రాంత అభివృద్ధికి సీఆర్‌పీఎఫ్ సాయమందిస్తుందన్నారు. గ్రామాల్లో తాగునీటి పథకాలు, బస్ షెల్టర్లు నిర్మించామన్నారు. దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, విద్యార్థినులకు సైకిళ్లు, స్కూల్స్‌కు, కళాశాలలకు కంప్యూటర్లు బహుకరించామన్నారు. లోతట్టు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు, నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశామన్నారు. నిరుద్యోగ యువతకు డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి, లైసెన్స్‌లు మంజూరు చేసినట్టు చెప్పారు. సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా గత 45 రోజులుగా 17 మంది పేద మహిళలకు స్థానిక పోలీసు స్టేషన్‌లో టైలరింగ్‌పై శిక్షణ ఇప్పించి, ఉచిత భోజన వసతి కల్పించామన్నారు. వారందరికీ సోమవారం ప్రశంసాపత్రాలు, ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశామన్నారు. పేద గిరిజనుల కోసం ఏటా నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. స్థానిక పోలీసు స్టేషన్‌వద్ద గత వారంరోజులుగా సీఆర్‌పీఎఫ్ డీ42 బెటాలియన్ ఆధ్వర్యంలో యువతకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన టీమ్‌లకు సోమవారం బెటాలియన్ కమాండెంటు ధర్మప్రకాశ్ బహుమతి అందజేశారు. పోటీల్లో పాల్గొన్న 17 టీములకు క్రికెట్ కిట్లను అందజేశారు. సీఆర్‌పీఎఫ్ డీ42 బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, సిబ్బంది, స్థానిక పోలీసుస్టేషన్ ఎస్ఐ ఎం.సంతోష్‌కుమార్, ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్ రాపేటి వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న సీఐ రమేష్,పక్కన ఎస్ఐ రవీంద్ర

ముంచంగిపుట్టు: మండలంలో రాత్రిపూట జరుగుతున్న దొంగతనాల పట్ల మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జి.మాడుగుల సీఐ ఎస్.రమేష్ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక పోలీసు స్టేషన్‌ను ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత రెండు వారాలుగా మండలంలో జరుగుతున్న దొంగతనాలపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ముంచంగిపుట్టు, జి.మాడుగుల, పెదబయలు పోలీసు స్టేషన్‌లతో పాటు ఒడిశాలోని పాడువ, మాచ్‌ఖండ్, లంతాపుట్టు పోలీసు స్టేషన్‌ల సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. రాత్రిపూట పెట్రోలింగ్ సైతం నిర్వహిస్తున్నారని, తనిఖీలు ముమ్మరం చేసినట్టు చెప్పారు.ప్రజలంతా దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో అనుమానస్పదంగా ఎవరూ తిరిగినా తమకు సమాచారం ఇవ్వాలని, ముఖ్యంగా అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా రాత్రి 12 గంటల నుంచి ఉదయం 5గంటల వరకు ఎవరూ బయట తిరగొద్దన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. దొంగతనాల నివారణపై ప్రజల సహకారం అవసరమన్నారు. దుకాణాలు, ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని, రాత్రిళ్లు ఇంటి బయట విద్యుత్ దీపాలు వెలిగించే ఉంచాలని కోరారు. ఎస్ఐ కె.రవీంద్ర, ఏఎస్ఐ తిరుపతిరావులున్నారు.

నాటు తుపాకీలు అప్పగింత


పాడేరులో పోలీసులకు నాటు తుపాకులను అప్పగిస్తున్న గిరిజనులు


అనంతగిరిలో సర్పంచ్, మహిళ పోలీస్ సహకారంతో ఇద్దరు అందించిన తుపాకులను చూపిస్తున్న అనంతగిరి ఎస్ఐ రాము


రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించిన నాటు తుపాకులతో సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐలు వెంకయ్య, రఘునాథరావు


అడ్డతీగల పోలీసు స్టేషన్‌కు అప్పగించిన నాటు తుపాకులను చూపుతున్న సీఐ రవికుమార్, ఎస్ఐలు అప్పలరాజు, లతాశ్రీ

పాడేరు: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు మేరకు గిరిజనులు వేటకు ఉపయోగించే నాటు తుపాకులను స్వచ్ఛందంగా సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అప్పగిస్తున్నారు. తాజాగా పోలీసుల పిలుపుతో మండలంలోని కుజ్జెలి పంచాయతీ ఎగుమోదాపుట్టు గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు, ఐసుకలు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు సోమవారం పాడేరు పోలీస్ స్టేషన్‌లో సీఐ డి.నవీన్‌కుమార్‌కు నాటు తుపాకులను అప్పగించారు. వారిని సీఐ అభినందించారు. నాటు తుపాకులు కలిగిన మిగిలిన వ్యక్తులు కూడా గడువులోగా స్వచ్ఛందంగా వచ్చి అప్పగించాలన్నారు. పోలీసులు సోదాలు నిర్వహించిన సమయాల్లో నాటు తుపాకులు కలిగి ఉంటే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఐ లక్ష్మణ్‌రావు తదితరులున్నారు.

అనంతగిరి: మండలంలోని గుమ్మకోట పంచాయతీకి చెందిన ఓ ఇద్దరు వ్యక్తులు తమ వద్ద ఉన్న రెండు నాటు తుపాకులను స్వచ్ఛందంగా అనంతగిరి పోలీస్‌స్టేషన్‌కు సోమవారం అప్పగించినట్టు ఎస్ఐ కరక రాము తెలిపారు. సర్పంచ్ అప్పారావు, మహిళ పోలీస్ భారతి సహకారంతో ఆయా వ్యక్తులు తుపాకులు స్వచ్ఛందంగా తీసుకువచ్చి, అప్పగించడంతో వారిని ఎస్ఐ అభినందించారు.

రాజవొమ్మంగి: మండలంలోని కింద్ర గ్రామానికి చెందిన ఇద్దరు, వాతంగి, ఓకుర్తి గ్రామాలకు చెందిన ఆరుగురు వ్యక్తులు తమ వద్ద ఉన్న వేటకు ఉపయోగించే నాటు తుపాకులను జడ్డంగి, రాజవొమ్మంగి పోలీసు స్టేషన్‌లలో స్వచ్ఛందంగా అప్పగించినట్టు సీఐ సన్యాసినాయుడు చెప్పారు. ఎస్‌లు వెంకయ్య, రఘునాథరావు ఉన్నారు.

అడ్డతీగల: అడ్డతీగల పీఎస్ పరిధిలో ముగ్గురు, దుశ్చర్తి పీఎస్ పరిధిలో ఇద్దరు వ్యక్తులు వేటకు ఉపయోగించే నాటు తుపాకులను స్వచ్ఛందంగా వారు అందజేసినట్టు సీఐ ఆర్.రవికుమార్ చెప్పారు. ఎస్ఐలు అప్పలరాజు, లతాశ్రీ తదితరులున్నారు.

వై.రామవరం: జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా, రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ అడహల్లి ఆదేశాల మేరకు ఎవరి వద్దనైనా నాటు తుపాకుల, లైసెన్స్ లేని ఆయుధాలు ఉంటే త్వరితగతిన పోలీసుస్టేషన్‌లో అందజేయాలని ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. నాటు తుపాకులు, ఆయుధాలను స్వచ్ఛందంగా అందజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్, ఆర్‌జేడీ జ్యోతి కుమారి


అరకులోయలోని పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు


అరకులోయలో పరీక్ష కేంద్రం వద్ద ఆర్‌జేడీ జ్యోతికుమారి


అరకులోయలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న పీఓ అభిషేక్

అరకులోయటౌన్: అరకులోయలో సోమవారం జరిగిన పదో తరగతి పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగింది. అరకులోయలోని కంతబౌంషుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏపీ గురుకులం బాలుర ఉన్నత పాఠశాల, కొత్త భల్లుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలలో మొత్తం 809 మందికి గాను 800 మంది హాజరైనట్టు ఎంఈవో మోహన్‌రావు తెలిపారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

డుంబ్రిగుడ (అరకులోయటౌన్): డుంబ్రిగుడ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల పాఠశాలల్లో సోమవారం జరిగిన పదో తరగతి పరీక్షల్లో 430 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావల్సి ఉండగా నలుగురు గైర్హజరైనట్టు ఎంఈవో శెట్టి సుందరరావు చెప్పారు.

పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు

మండలంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను అల్లూరి జిల్లా అబ్జర్వర్ ఎం.జ్యోతికుమారి, పాడేరు ఐటీడీఏ పీఓ అభిషేక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతగిరిలోని 4 రెగ్యూలర్ పరీక్ష కేంద్రాలు, అరకులోయలోని కొత్తభల్లుగుడ రెగ్యూలర్ కేంద్రాలతో పాటు అరకులోయలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓపెన్ టెన్త్ పరీక్ష కేంద్రాలు తనిఖీ చేశానన్నారు. పరీక్షలు సజావుగా జరుగుతున్నాయన్నారు. పాడేరు ఐటీడీఏ పీఓ అభిషేక్ అరకులోయలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కంతబౌంషుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల రెగ్యూలర్ సెంటర్‌లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ అభిషేక్ మాట్లాడుతూ మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా చూడాలని హెచ్‌ఎంలకు సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని,గదులలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠశాలల్లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షలు జరిగే వరకు 144 సెక్షన్ అమలులో ఉంచాలని సూచించారు. డీడీ మల్లిఖార్జునరావు తదితరులున్నారు.

వెంకన్న కల్యాణానికి నేడే అంకురార్పణ


బేడా మండపం, ఆస్థాన మండపం చుట్టూ ప్రదక్షిణలు చేసే భక్తుల కోసం వేసిన టెంట్లు

నక్కపల్లి: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం, ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణానికి మంగళవారం అంకురార్పణ జరగనుంది. ఉదయం 9.45 గంటలకు స్వామివారి పెండ్లి కావిడిని ఉపమాక మాడ వీధుల్లో ఊరేగిస్తారు. స్వామివారి కల్యాణోత్సవాలకు అందరూ ఆహ్వానితులేనంటూ పెండ్లికావిడిని ఊరేగించడంతో భక్తులు స్వామివారికి పసుపు కుంకుమలు, కొబ్బరికాయలు కానుకగా సమర్పిస్తారు. సాయంత్రం అంకురార్పణతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. రాత్రి 7 గంటలకు సుదర్శన పెరుమాళ్లను పల్లకిలో ఉంచి మత్స్యంగ్రహణం(పుట్టమన్ను) తీసుకు రావడానికి ఉత్తర ఈశాన్య దిక్కు గల ప్రాంతానికి తీసుకెళతారు. అనంతరం అశ్వవాహనంపై తిరువీధి సేవ జరుగుతుందని ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ తెలిపారు.

టీటీడీ విస్తృత ఏర్పాట్లు

20వ తేదీ బుధవారం రాత్రి గరుడాద్రి పర్వతంపై కల్కి అవతారంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణం ఘనంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది.

వేసవి తాపాన్ని తట్టుకునేలా ఏర్పాట్లు

వేసవి కాలం సమీపించడం, ఎండ వేడిమి ప్రారంభం కావడంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్వామివారి కల్యాణోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. దర్శనానికి వచ్చే భక్తుల కోసం క్యూకాంప్లెక్స్‌లు, బారికేడ్ల నిర్మాణం, షామియానాలు, జర్మన్ టెంట్లు వేసే కార్యక్రమం పూర్తయింది. ప్రధాన రాజగోపురం బయట భక్తుల కోసం విశాలమైన పెద్ద షెడ్డు వేశారు. పుష్కరిణిని శుభ్రం చేసి నాచు, పూడికతీత పనులు పూర్తి చేశారు. రక్షణ గ్రిల్స్ ఏర్పాటు చేశారు. మెట్లమార్గంలో రెయిలింగ్ ఏర్పాటు చేశారు. షెడ్లలో భక్తులు సేద తీరేందుకు గ్రీన్ మ్యాట్‌లు వేస్తున్నారు. మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం కల్పించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DISTANCE EDUCATION
■ ఆంధ్రా యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్: BA, B.Com, B.Sc., MA, M.Com., M.Sc., MBA & MCA అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఫోన్: 73862 63237, 90590 86040 [V-2446]

Real Estate

PLOT FOR SALE
■ విశాఖ 'టు' చెన్నైయ్ బీచ్ కారిడార్‌కి 3 కి.మీ.లో 150 గజాలు 12 లక్షలకే. 120 బిట్లు కలవు. వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు EMI కలదు. ఫోన్ : 81217 60605 [V- 796989]

Services

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11800]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

Wanted

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217. [M-1233889]
■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు టెలికాలర్స్ (F) & కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర।। లావణ్య: 88856 47425 [V-1948]
■ హైదరాబాద్‌లోని ఆప్తా హోంకేర్‌లో వృద్ధులను చూసుకోడానికి 21-45వయసు గల M/F కేర్ టేకర్స్ కావలెను. జీతం: 16-20వేలు, భోజనం, వసతి, ఇన్సూరెన్స్ గలవు. సంప్ర।। 9381848549 [G-1685]
■ Free Software Traning : B.Tech - Degree 21, 22, 23 Pass Outs, 4 Months Duration @ Dwarakanagar. Ph : 99633 66009, 95739 79344 [V-5588]
■ ప్రముఖ కేబుల్ సంస్థ వైజాగ్, విజయవాడ, నెల్లూరు నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను.(మేల్) అర్హత: 9th, 10th, ITI, ఇంటర్, శాలరీ:10-15వేలు.8341024265,7013980202 [G-824374]
■ Wanted Public Relation Officer for students mobiligation into an admissions, BMS Visakhapatnam. 7995013422 [S-5722]
■ సువర్ణభూమి కంపెనీలో పనిచేయుటకు 10th - P.G. చదివిన యువతి, యువకులు కావలెను. 7500 /- to 25,000/- జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. చినబాబు (AVP) ఫోన్: 83419 19629. [V-823757]
■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం స్త్రీ/పు కావలెను. జీతం : 15-25 వేలు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. సంప్ర. 95027 12418, 90306 12463. [M-1233892]
■ ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీ: 20k ఫోన్: 8977639662 / 8977639663 [H-799855]
■ ప్రముఖ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేయుటకు లోడింగ్ సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, డ్రైవర్స్, కార్గో లోడర్స్,కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 25000/- 35000/- రూం+భోజనం ఫ్రీ. ఫోన్: 7093769794. [H-788072]

సినిమా వార్తల కోసం లాగ్‌ఆన్ అవ్వండి www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నీచర్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను
అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం